# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 25 జులై, 2026 | పేజీలు :08


## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శ



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కేసనపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,మాజీ జెడ్‌పీటీసీ చొప్పరి సదానందం తండ్రి చొప్పరి లింగయ్య ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కేసనపల్లి శుక్రవారం గ్రామానికి చేరుకున్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మృతుడు లింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను కలిసి వారిని ఓదార్చారు.ఈ కష్టసమయంలో కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ప్రజలకు చేరువ చేయాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ప్రజలకు చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ప్రత్యేక వైద్య సేవలు, రోగులకు అందిస్తున్న చికిత్సా సౌకర్యాలు, వైద్యుల సేవల అందుబాటు, మౌలిక వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రస్తుతం అనేక ప్రత్యేక వైద్య సేవలు అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులో ఉన్నప్పటికీ వాటిపై ప్రజలకు తగిన అవగాహన లేకపోవడం వల్ల ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అనవసరంగా అధిక వ్యయం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభిస్తున్న అన్ని ప్రత్యేక వైద్య సేవల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులు సాధ్యమైనంత ఎక్కువ మంది ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వాసం పెంచుకుని అందుబాటులో ఉన్న సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ప్రత్యేక వైద్య విభాగానికి సంబంధించిన సేవలు, వైద్యుల అందుబాటు రోజులు, చికిత్సల వివరాలను ఆసుపత్రి ఆవరణలో స్పష్టంగా ప్రదర్శించడంతో పాటు గ్రామాలు, పట్టణాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని వివిధ ప్రత్యేక వైద్య విభాగాలను సందర్శించి, అక్కడ అందుతున్న సేవలను పరిశీలించారు.న్యూరో సర్జరీ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్ వెన్నెముక సమస్యలు, మెడ సంబంధిత వ్యాధులు, తలకు గాయాలైన రోగులకు చికిత్స అందిస్తున్న విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. న్యూరో సర్జన్ ప్రతి బుధవారం, శుక్రవారం రోగులకు సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఫిజియోథెరపీ విభాగాన్ని సందర్శించి ప్రమాదాలు, పక్షవాతం, కీళ్ల నొప్పులు, శస్త్రచికిత్సల అనంతర పునరావాస సేవలు పొందుతున్న రోగులతో మాట్లాడి అందుతున్న సేవలపై ఆరా తీశారు.2డీ ఎకో సేవలను పరిశీలించిన కలెక్టర్ గుండె సంబంధిత పరీక్షలు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు.ఏటీఎఫ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ మద్యం,మాదకద్రవ్యాలు, గంజాయి వ్యసనానికి చికిత్స, కౌన్సెలింగ్, పునరావాస సేవలు మరింత సమర్థవంతంగా అందించాలని సూచించారు.పీడియాట్రిక్ సర్జరీ విభాగంలో పిల్లలకు హెర్నియా, తీవ్రమైన కడుపు నొప్పి, తిత్తులు, చీము గడ్డల డ్రైనేజీ వంటి సమస్యలకు శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు.యూరాలజీ విభాగంలో ఫిమోసిస్, మూత్రనాళ సమస్యలు, స్టైనోసిస్ వంటి వ్యాధులకు చికిత్స అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. యూరాలజీ నిపుణులు ప్రతి మంగళవారం, గురువారం అందుబాటులో ఉంటారని తెలిపారు.న్యూరో ఫిజీషియన్ సేవలను కూడా కలెక్టర్ పరిశీలించి, నరాల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు నాణ్యమైన వైద్య సేవలు నిరంతరంగా అందేలా చర్యలు కొనసాగించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ప్రతి ప్రత్యేక వైద్య సేవపై ప్రజలకు స్పష్టమైన సమాచారం చేరేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రధాన కేంద్రాలుగా నిలవాలని, నాణ్యమైన వైద్య సేవలతో ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ సూపరిండెంట్ డా. హిమబిందు సింగ్,సి.ఎస్.ఆర్.ఎం.ఓ.డా. కృపా బాయి,డా.అప్పా రావు, సంబంధిత డాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల:**వేములవాడ టెంపుల్ ఏరి యా డెవలప్ మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం దేవాదాయ శాఖ, మున్సిపల్, ఆర్ అండ్ బీ, ఎన్పీడీసీఎల్, పశు సంవర్ధక శాఖ, రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులకు ప్రతి పనికి గడువు నిర్ణయించి.. పూర్తి చేయాలని ఆదేశించారు. . అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.రాజ రాజేశ్వర ఆలయానికి చెందిన నూతన గోశాల స్థలం కేటాయింపు, మిగతా పనుల పురోగతిని రెవెన్యూ, పశు సంవర్ధక శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో తుది దశ పనులను త్వరితగతిన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సందర్శనలో ఆర్డీఓ కేఎస్బీ కుమారి, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహ చారి, పర్యాటక శాఖ ఎస్ ఈ సరిత, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఆలయ ఈఈ రాజేష్, నీటి పారుదల ఈఈ దయాకర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఎన్పీడీసీఎల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఆయిల్ పామ్ సాగును మరింత పెంచాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా

**ప్రజాపక్షం/కరీంనగర్:** దీర్ఘకాలంగా లాభాలు అందించే ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆయా శాఖల అధికారులతో ఆయిల్ ఫాం సాగు పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు.జిల్లాలో ఆయిల్ ఫాం సాగు విస్తీర్ణం, నిర్దేశించుకున్న లక్ష్యం తెలుసుకున్నారు. రైతువేదికల ద్వారా, గ్రామపంచాయతీల ద్వారా ఆయిల్ ఫామ్ సాగుతో కలిగే లాభాలు, ప్రభుత్వ రాయితీలను రైతులకు వివరించాలని సూచించారు. మండలాల వారీగా, గ్రామాల వారీగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న, సాగుకు ఆసక్తి ఉన్న రైతుల వివరాలు తయారు చేయాలని ఆదేశించారు. ఎల్ నినో – వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్ ఫామ్ సాగు రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని.. సాగు విస్తీర్ణం పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఏఈవోలకు 25 ఎకరాల చొప్పున టార్గెట్ నిర్దేశించి పర్యవేక్షించాలన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి జిల్లాకు మరిన్ని మొక్కలు తెప్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లాలో గత నాలుగేళ్లలో 2640 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటించామని.. ఈ ఏడాది వెయ్యి ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు 767 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేశామని .. అందులో 474 ఎకరాలకు సంబంధించిన రైతులు..90 శాతం సబ్సిడీ పోను ఒక్కో మొక్కకు 20 చెల్లించారని అధికారులు.. కలెక్టర్ కు తెలిపారు. ఇప్పటివరకు 180 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటించామని.. మరో 170 ఎకరాల్లో త్వరలోనే మొక్కలు నాటించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గుంతలు పూడ్చిన గ్రామ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది

ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/గన్నేరువరం:** గన్నేరువరం నుంచి పారువెల్లకు వెళ్లే ప్రధాన రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారిందని మంగళవారం రోజున ప్రజాపక్షం దినపత్రికలో వచ్చిన కథనానికి వెంటనే స్పందించిన సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సిబ్బందితో గుంతలు పూడ్చారు. ప్రజాపక్షంలో వచ్చిన కథనానికి కాలనీవాసులతోపాటు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ నేతలు మోదీని విమర్శించడం సిగ్గుచేటు

ప్రజాపక్షం/రామడుగు: కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితర నేతలు నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై దేశ ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించడం చవుకబారుతనానికి నిదర్శన మని బిజెపి దళితమోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్ అన్నారు. శుక్రవారం దళితమోర్చా ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశ ప్రధాని ఇంటి ముందు చేసిన దుశ్చర్య తీరును నిరసిస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రదర్శించిన తీరును దేశ ప్రజలంతా గమనించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని దేశంలో ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని కేవలం వారి ఉనికి కోసమే ఇటువంటి హేయమైన చర్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బండి తిరుపతి రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు వేముల రమేష్, వంచ మనోజ్, ఉప సర్పంచ్ బీర్ల వినోద్, నాయకులు పురేళ్ల రాజశేఖర్, కారుపా కల నరేష్, బన్నీ, రాకేశ్, మణి, గంగరాజు, రాయుడు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## మృత్యుపాశంగా మారుతున్న నాటుసారా

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో గుడుంబా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పోలీసు, ఎక్సైజ్ శాఖల నిఘా లోపించడంతో తయారీదారులు బరితెగించి అడవి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున గుడుంబాను తయారు చేస్తు న్నారు.అనంతరం వాటిని గ్రామాల్లోకి తరలించి గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్నారు. ఆర్థిక స్తోమత లేని నిరుపేదలు తక్కువ ధరకు దొరుకు తుండటంతో ఈ నాటు సారాకు బానిసలవుతు న్నారు. ఫలితంగా తీవ్ర అనారోగ్యాల బారిన పడి విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు.పలు కుటుంబాలు వీధిన పడుతున్నా సంబంధిత శాఖ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఉన్నతాధి కారులు ఇప్పటికైనా స్పందించి, తనిఖీలు చేపట్టి గుడుంబా విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## బోర్ మోటర్ స్టార్టర్ ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురం గ్రామంలో దొంగతనం చోటుచేసుకుంది. హరిపురం గ్రామానికి చెందిన శెట్టి సద్దయ్య అనే రైతుకు చెందిన వ్యవసాయ బావి వద్ద ఉన్న విద్యుత్ మోటార్ స్టార్టర్ బాక్సును గుర్తు తెలియని దుండగులు దొంగిలించారు.శుక్ర వారం ఉదయం రైతు తన పొలానికి వెళ్లి చూసేస రికి స్టార్టర్ కనిపించకపోవడంతో ఒక్కసారిగా ఆవే దనకు గురయ్యాడు.కష్టపడి సాగు చేసుకుంటున్న తమపై ఇలాంటి దొంగతనాలతో అదనపు భారం పడుతోందని బాధితుడు వాపోయాడు.ఈ విష యమై స్థానిక పోలీసు స్టేషన్‌లో బాధితుడు శెట్టి సద్దయ్య ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్ మైలారపు లింబాద్రి

ప్రజాపక్షం/మెట్‌పల్లి: మెట్‌పల్లి పట్టణంలో నిర్మా ణంలో ఉన్న నూతన ప్రభుత్వ సామాజిక ఆసు పత్రి భవన పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, ఆసుపత్రిలో కల్పిస్తున్న మౌలిక సదుపాయాల ఏర్పాటుపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకు న్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగు ణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికా రులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, నరేష్, 13వ వార్డు కౌన్సిలర్ అజయ్ గుడికందుల, అజీమ్, శ్రీనివాస్ గౌడ్, డీఈ నాగేశ్వర్ రావు, కాంట్రాక్టర్, నాయకులు గజం రవి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ స్పాట్ అడ్మిషన్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి జిల్లాలోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు జిల్లా సమన్వయకర్త మణిదీప్తి ఒక ప్రకటనలో తెలిపారు.గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఎంపీసీ బైపీసీ గ్రూపులు, బాలికల జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ , సీఈసీ గ్రూపులలో పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మార్చి–2026లో పదో తరగతి ఉత్తీర్ణులై, 450 లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అర్హులని పేర్కొన్నారు.ప్రవేశాలకు హాజరయ్యే విద్యార్థులు మార్కుల మెమో జిరాక్స్,ఆధార్ కార్డు ఒరిజినల్‌తో పాటు జిరాక్స్, SSC బోనఫైడ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.జూలై 28, 2026 (మంగళవారం) ఉదయం 10.00 గంటలకు భూపతిపూర్ (క్రాస్ రోడ్), రాజీవ్ రహదారి, సుల్తానా బాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని నిర్ణీత తేదీన అవసరమైన ధ్రువప త్రాలతో స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావాలని, అడ్మిష న్లకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 95504 46246 నంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా సమన్వ యకర్త కోరారు.

## నీట్ పేపర్ లీకేజీపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును తీవ్ర అనిశ్చితిలోకి నెట్టిననీట్ పేపర్ లీకేజీ ఘటన అత్యంత దురదృష్టకరమని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద పౌరహక్కుల సంఘం, రైతుకూలి సంఘం, ఏ ఐ ఎఫ్ బి విద్యార్థి విభాగం సంయుక్తంగా నిరసన కార్యక్రమాన్ని చేప ట్టారు.ఈ సందర్భంగా గుమ్మడి కొమురయ్య మాట్లా డుతూ లక్షలాది మంది విద్యార్థులు ఎంతో కష్టపడి పరీక్షలకు సిద్ధమవుతుంటే, కొందరి అవినీతి చర్యల వల్ల వారి భవిష్యత్తు ప్రమాదంలో పడటం అత్యంత బాధాకరమని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం మాట్లాడుతూ వరుసగా పరీక్షల నిర్వహణలో వివాదాలకు కారణమవుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ను రద్దు చేసి, విద్యార్థుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా శాస్త్రీయ, పారదర్శక, అవినీతిరహిత పరీక్షా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని



అన్నారు. ఈ ఘటనతో మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి నష్టపరిహారం చెల్లించి, కుటుంబ సభ్యు లకు ప్రభుత్వ ఉద్యోగం లేదా తగిన ఆర్థిక భరోసా కల్పించాలని, ఇటీవల జరిగిన పోలీసుల లాఠీచార్జ్‌లో తీవ్రంగా గాయపడి మరణించిన విద్యార్థిని కుటుంబా నికి రూ.1 కోటి నష్టపరిహారం ప్రకటించి, ఈ ఘట నపై న్యాయ విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ నిరసన కార్యక్రమంలో వెల్తురు సదానందం, ఈర్ల రామ్ చందర్, శ్రవణ్ ,రామిల్ల బాపు, కుమ్మరి మోహన్ బాబు,చాట్ల చందు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల జోలికొస్తే తాటా తీస్తాం

ప్రజాపక్షం/కరీంనగర్: బీజేపీ గుండాల్లారా.. కాంగ్రెస్ నేతల జోలికొస్తే తాటా తీస్తాం. మా ఓపి కను అలుసుగా తీసుకుంటే వీధుల్లో తిరగలేరు. తస్మాత్ జాగ్రత్త... కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసేదాకా విడిచిపెట్టే ప్రసక్తే లేదు. ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడతాం. నరేంద్ర మోడీకి ఇక శంకరగిరి మాన్యాలు తప్పవు అంటూ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు బీజేపీ నాయకులను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని, లీకేజీకి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ నగరంలోని మాజీ డివిజన్ తీగలగుట్టపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరె స్టును ఖండిస్తూ కార్యకర్తలు కళ్లకు నల్ల గంతలు కట్టు కుని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్‌రావు మాట్లా డుతూ, కాంగ్రెస్ నాయకుల సహనాన్ని బలహీనతగా



భావించి బీజేపీ గుండాలు వరుసగా దాడులకు పాల్ప డుతున్నారని ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలియజేసేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యాలయానికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిప డ్డారు. ఇకపై ఇలాంటి దౌర్జన్యాలను సహించేది లేదని స్పష్టం చేశారు. లాఠీలతో బిజెపి గుండాలు దౌర్జ న్యంగా దాడులకు దిగారని మండిపడ్డారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పద్మాకర్ రెడ్డి, ఆర్ల మల్లేశం, శ్రీనివాస్, ఎలగందుల సర్పంచ్ నిమ్మల అంజన్న, దుగ్గు మహేందర్ పాల్గొ న్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/రామడుగు : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వ కుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం రామడుగు మండల కేంద్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి తలసేమియా వ్యాధి చిన్నారుల సహాయార్థం 35 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై విసిగి పోయారని రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచి అధికారం చేపడుతుందని రానున్నది రామరాజ్యమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్ రావు, పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, సర్పంచులు గాదె మధుకర్ రెడ్డి, గుర్ల శేఖర్, పంజాల జగన్మో హన్ గౌడ్, గంట్ల రవీందర్ రెడ్డి, ఒంటెల రమణారెడ్డి, బండారి ప్రవీణ్, వీర్ల సంజీవరావు, నాగి శేఖర్, పూదూరి మల్లేశం, అరపెల్లి ప్రశాంత్, జవ్వాజి శేఖర్, గుండి ప్రవీణ్, ఒకంటి చంద్రరెడ్డి, సైండ్ల కరుణాకర్, మాజీ ఎంపిటిసి ఎడవెల్లి పాపిరెడ్డి, ఎస్‌డి ఫిరోజ్, చెన్నూరు శ్రీకాంత్, సంతోష్ రెడ్డి, భూత్కూరి సురేష్, చిరుత జగన్, నేరేళ్ల సంపత్, రాజిరెడ్డి, సాయి, కల్లెపెల్లి కుమార్, ఎస్‌కె సోహేల్, అసంపెల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### జమ్మికుంటలో

ప్రజాపక్షం/జమ్మికుంట : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు 50వ జన్మదినం సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాలమేరకు జమ్మికుంట మండలం మాచన పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పర్లపల్లి రమేశ్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల మధ్యన అట్టహాసంగా జరిగిన ఈ వేడుకలలో కేక్ కట్ చేసి వృద్ధులకు, పిల్ల లకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్లపల్లి రమేశ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ చూపిన అడు గుజాడల్లో తామంతా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కేటీఆర్ భవిష్యత్‌లో ఇంకా ఎన్నో జన్మదిన వేడుకలను ఉన్నత స్థానాలలో జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో అష్ట ఐశ్వ ర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు బోలెవెన ఎర్రయ్య, బొజ్జం తిరుపతి రెడ్డి, వేల్పుల శ్రీకాంత్, ఉమ్మడి రవి, కొదారి సతీష్, గాజుల సంపత్, గుర్రం రాంరెడ్డి, సత్తిరెడ్డి, సముద్రాల సంపత్, పోల్నాని తిరుపతి రావు, కేటీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

### కరీంనగర్ టౌన్‌లో

ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను కరీంనగర్ జిల్లాలో గులాబీ శ్రేణులు అత్యంత నిరాడంబరంగా సేవా కార్యక్రమాల మధ్య నిర్వహించారు. పుట్టినరోజు సంద ర్భంగా ఏలాంటి ఆడంబరాలకు పోవద్దని కేవలం ప్రజా సేవకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నాయకులు జిల్లావ్యాప్తంగా విభిన్న కార్యక్రమాలు చేపట్టారు. రేకుర్తి బధిరుల ఆశ్రమ పాఠశాలలో బిఆర్ఎస్ నగర శాఖ అధ్య క్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో రేకుర్తిలోని బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఒక సంవత్సరానికి సరిపడా నోటు పుస్త కాలు, పెన్నులు, స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు. కేటీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, తెలంగాణ ప్రజ లకు తన సేవలను ఎల్లవేళలా అందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. నగరంలోని మార్కెట్ రోడ్డులో గల శ్రీ వెంకటే శ్వర స్వామి ఆలయంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జి.వి.రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కార్పొరేటర్లు కాల్వ మల్లేశం, గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు ఐలేందర్ యాదవ్, గందె మహేష్, రాజశేఖర్, సదానందచారి, అనూప్ కుమార్, డివిజన్ నాయకులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, కేటీఆర్ అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

### ముత్తారంలో

ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రం లోని కాసర్లగడ్డ బస్టాండ్ ఆవరణంలో శుక్రవారం బిఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కేటిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ వైస్ ఎంపీపీ,ముత్తారం సర్పంచ్ సుధాటి రవీందర్ రావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,షేర్ స్వామి, బొమ్మిడి మల్లేష్,బిక్కినేని సుధాకర్ రావు,నరేడ్ల రమేష్, పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో వార్షిక తనిఖీ

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ఫ్రెండ్లీ పోలీసింగ్ కు అసలైన నిర్వచనం సుల్తానాబాద్ పోలీసు అని చెప్పడంలో అతిశయోక్తి లేదని డిసిపి రాంరెడ్డి అన్నారు.శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి,ఐపీఎస్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయానికి చేరుకున్న డీసీపీ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు,పెండింగ్ ట్రయల్ కేసులకు సంబంధించిన సీడీ ఫైళ్లను పరిశీలించారు.గ్రేవ్ కేసులు, ముఖ్యంగా పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని సూచించారు.కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ తనిఖీ చేస్తూ,సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు సూచించారు. సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు



గమనించాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసు అధికారులు పాల్గొన్నా రు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మండల స్థాయి సమీక్ష సమావేశం

**ప్రజాపక్షం/ముస్తాబాద్:** ముస్తాబాద్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ అధ్యక్షతన, ఆధ్వర్యంలో (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమానికి సంబంధించి మండల స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత బలోపేతానికి బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన లక్ష్యాలను ప్రతి మండలంలో సమర్థవంతంగా అమలు చేసి, సార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శులు ఎదునూరి గోపి,బుచ్చెల్లి మహేశ్వరి లు, ఉప సర్పంచ్ లు కోలా కృష్ణా, గాడిచర్ల శ్రీనివాస్, సత్యం ఎల్లం,బి ఎల్ ఓ –2లు మరియు బూత్ అధ్యక్షులు పార్టీ పాల్గొన్నారు.

## జనజాగరణ యాత్రను విజయవంతం

**ప్రజాపక్షం/ధర్మపురి :** సీపీఎస్ ను రద్దు చేయాలనే ఏకైక లక్ష్యం తో తెలంగాణ స్టేట్‌కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్సీపీఎస్ఈయూ) ఆధ్వర్యంలో చేపడుతున్న జనజాగరణ యాత్రను విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు.సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ యాత్ర ప్రారంభమైందని,ఈనెల 25 శనివారం రోజున ధర్మపురి చేరుకోనుందని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ధర్మపురి పట్టణంలోని శ్రీ లక్ష్మి నరసింహ ఏ సి ఫంక్షన్ హాల్ నుండి మోటారు సైకిల్ ర్యాలీ ద్వారా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కు వెళ్లి మంత్రికి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయులు,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పవన్ కోరారు.

## సింగిల్ విండో చైర్మన్‌గా జానీ, వైస్‌చైర్మన్‌గా బండారి రమేష్ ప్రమాణ స్వీకారం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ గా కల్లేపల్లి జానీ, వైస్ చైర్మన్ గా బండారి రమేష్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. దీనితోపాటు డైరెక్టర్లుగా చిగురు రాజశేఖర్ రెడ్డి, ఎర్రం రాజిరెడ్డి, ఆసరి రమ, దాసరి రాజిరెడ్డి, కొమురవెల్లి చక్రధర్, మిర్యాల సరోజన, పోచంపల్లి రాజు, పోతర వేణి తిరుపతి,రాయుళ్ల రాయమల్లు, తిప్పారపు స్వరూప, బిజిలి పెద్దరాజయ్య, తదితరులు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. నూతన పాలకవర్గాన్ని కార్యదర్శి నబియుద్దీన్, అజయ్ గౌడ్, చిగిరి సతీష్ రెడ్డి శాలువలతో ఘనంగా సన్మానించారు.

## మంథనిలో అభివృద్ధి కనిపించకపోతే కళ్లు తెరిచి చూడండి

**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న పటేల్ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, వాస్తవాలను విస్మరించి ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు.నాగేపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రతిపక్ష నాయకులు చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తొట్ల తిరుపతి యాదవ్ విమర్శించారు. శ్రీధర్‌బాబు ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తుంటే, అభివృద్ధి కనిపించడం లేదని మాట్లాడటం ప్రజలను అవమా



నించడమేనన్నారుగత రెండేళ్లలో మంథని నియోజకవర్గంలోని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు,ప్రధాన రహదారులు నిర్మించామని తెలిపారు.యువత ఉపాధి అవకాశాల కోసం నాక్ ఆధ్వర్యంలో రూ.20 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లె రామ్మూర్తి, ఎస్.ఎస్. అన్వర్, మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్,, దేవక్క–కొమురయ్య గౌడ్, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, కార్యకర్తలు,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## లాఠీచార్జితో నీట్ విద్యార్థుల ఉద్యమాన్ని ఆపలేరు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం లాఠీచార్జీ చేయడం అత్యంత దుర్మార్గమని,ఇలాంటి చర్యలతో ఉద్యమాలను ఆపలేరని బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్ తీవ్రంగా హెచ్చరించారు.నీట్ అభ్యర్థుల పోరాటానికి బహుజన్ సమాజ్ పార్టీ తరపున




సంపూర్ణ మద్దతు ప్రకటించారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట బీఎస్పీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వరికిల్ల మల్లేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువత,విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.దేశాన్ని విద్యాపరంగా అంధకారంలోకి నెట్టేస్తున్న చేతకాని బీజేపీ ప్రభుత్వం,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే తమ పదవులకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులపై పోలీసులతో లాఠీచార్జీ చేయించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ దేశవ్యాప్త పోరాటానికి,నీట్ విద్యార్థుల డిమాండ్లకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు,మాజీ ముఖ్యమంత్రి,ఎంపీ కుమారి మాయావతి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జ్ క్యాదసి రవిందర్,జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్,కోశాధికారి పులిపాక బొందాలు, జిల్లా కార్యదర్శి నక్క తిరుపతి,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బోంకూరి దుర్గయ్య,మంథని ఇంచార్జ్ జనగామ రవి కుమార్, రంజిత్,ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్,కోశాధికారి మల్లారపు రవిందర్,పట్టణ అధ్యక్షురాలు రామిళ్ల శారద,తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్, ఎలెన్ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక జాబ్ మేళా

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, పెద్దపల్లి, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఎలెన్ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో జూలై 30, 2026న పెద్దపల్లిలోని టాస్క్ రీజనల్ సెంటర్‌లో ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాజశేఖర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ సమీపంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థలో ఉద్యోగాల భర్తీ కోసం 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.18,000 నుంచి రూ.20,000 వరకు వేతనంతో పాటు పీఎఫ్ (PF), ఈఎస్ఐ (ESI), ఉచిత భోజనం, రవాణా సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.అదే రోజు బీఎస్సీ కెమిస్ట్రీ, బీఎస్సీ బయోటెక్నాలజీ పూర్తి చేసిన అభ్యర్థుల కోసం మూడు నెలల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ప్రోగ్రామ్ కు నమోదు, ఎంపిక ప్రక్రియ కూడా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ అందించి, అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల ధృవపత్రాలు, ఆధార్ కార్డు, ఇతర అవసరమైన పత్రాలతో జూలై 30, 2026న పెద్దపల్లి ఆర్టీసీ బస్ స్టాండ్ సమీపంలోని బస్ డిపో ప్రాంగణంలో ఉన్న టాస్క్ రీజనల్ సెంటర్‌కు హాజరై ఇంటర్వ్యూలు, నమోదు ప్రక్రియలో పాల్గొనాలని కోరారు.జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ ప్రత్యేక జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడంతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలోపేర్కొన్నారు.

## కెజిబివిలో ఇంటర్మీడియట్ సిఇసి ఫస్ట్‌ఇయర్ స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) లో ఖాళీగా ఉన్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈసీ గ్రూప్ 15 అడ్మిషన్లు కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టుగా స్పెషల్ ఆఫీసర్. M. స్వప్న ఒక ప్రకటనలో తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9849490479 నందు సంప్రదించగలరని ప్రిన్సిపాల్ స్వప్న తెలిపారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన పిట్ల వంశీ అనే యువకుని ఆత్మహత్యకు బిజెపి పార్టీ కారణమని అందుకు బాధ్యత వహించి ధర్మేంద్ర ప్రసాద్ రాజీనామా చేయాల్సిందేనని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మృతిని తల్లిదండ్రులను పరామర్శించిన అనంతరం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బిజెపి పార్టీ, ప్రధానమంత్రి మోదీ అన్న వంశీకి ఇష్టమని, కానీ ఇటీవల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు నచ్చక, నీట్ పేపర్ లీకేజీ కారణంగా విద్యార్థులు తీవ్రంగా నష్టపోవడం, జరిగిన దారుణాన్ని సరిదిద్దుకోకుండా విద్యార్థులపై లాఠీ చార్జి చేయడం, కేసులు పెట్టడం వంటి చర్యలతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తన బాధ్యతను నేరవేరిస్తే అది కూడా తప్పు అంటూ వారిని అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు. వంశీ కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని తెలుపగా, వెంటనే జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి, సర్పంచులు కల్లూరి బాపురెడ్డి, చిర్రం నాగరాజు, మాదాసు బాబు, జిల్లా కార్యదర్శి గిరిధర్ రెడ్డితో పాటు మండల నాయకులు ఉన్నారు.

## ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో విద్య సంస్థల బంద్ విజయవంతం

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎన్ ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో కళాశాలలను పాఠశాలలను నీట్ పేపర్ లీక్ నిరసనగా ముస్తాబాద్ మండలంలోని విద్య సంస్థలు బందుకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ మీడిదొడ్డి భాను కుమార్ మాట్లాడుతూ,నీట్ పరీక్ష లీకేజీ సందర్భంగా ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థి యువతులపై పోలీసు వాళ్ళ లాఠీచార్జిలను ఖండించారు. విద్యార్థులపై లాఠీచార్జి చేయడం అవామణికంఅన్నారు. నీట్ పేపర్ లీకేజ్ పై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన, మెనూ ఛార్జీలు, జీతాలు పెంచాలని డిమాండ్

**ప్రజాపక్షం/బోయినపల్లి/వేములవాడ:** పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన మెనూ ఛార్జీలను పెంచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో మిడ్ డే మీల్స్ కార్మికులు ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తాసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓలకు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మిడ్ డే మీల్స్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ మాట్లాడుతూ. మార్కెట్‌లో కోడిగుడ్లు, వంటనూనె, గ్యాస్, పప్పు ధాన్యాలు, ఇతర నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదని మండిపడ్డారు. డిమాండ్లు నెరవేర్చకపోతే మధ్యాహ్న భోజన సేవలను నిలిపివేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అంజవ్వ, కవిత, వెంకయ్య, భారతవ్వ, నడిబొట్టు లక్ష్మి, కవిత, నరసయ్య, మల్లేశం, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# 20 రోజులుగా నరకం చూస్తున్నాం...

**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణంలోని 11వ వార్డులోని ఉర్దూ మీడియం స్కూల్ ప్రధాన ద్వారం ఎదురుగా డ్రెయినేజీ నీరు నిల్వ ఉండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి పక్కనే ఉన్న డ్రెయిన్ దెబ్బతినడంతో మురుగు నీరు బయటకు వచ్చి గుంతలో నిల్వ ఉండిపోయింది. వర్షం కురిస్తే పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారుతుందని చెబుతున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి నిల్వ నీటిని తొలగించడంతో పాటు డ్రెయినేజీ మరమ్మతులు చేపట్టి



సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విద్యార్థులు, అధ్యాపకులు, స్థానికులు కోరుతున్నారు.

**20 రోజులుగా నరకం చూస్తున్నాం...**

**మారుపాక నర్సవ్వ, 11వ వార్డు, వేములవాడ.**

మా ఇంటి ముందు ఇలా మురుగునీరు 20 రోజులుగా ఇలాగే ఉంటుంది. ఇక్కడే ఉన్న ఓ ప్లాట్ యజమాని మురికినీరు ఇలాగే ఉండేలా గొయ్యిని తవ్వి వదిలేశాడు. దీంతో మురికినీరంతా చేరుకుని నిత్యం నరకం చూస్తున్నాం. మున్సిపల్ అధికారులు ఇటువైపు కన్నెలైనా చూడటం లేదు. పైపెచ్చు ఇక్కడ ఉర్దూ మీడియం స్కూల్ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

## క్రీడలతో స్నేహభావం

### జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ వాణి

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నఖేలో ఇండియా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను శుక్రవారం చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరంచైర్ పర్సన్ మాట్లాడుతూ.. మహిళల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి 'అస్మిత' లీగ్ ఒక అద్భుతమైన వేదిక అని కొనియాడారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించి జిల్లాకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ అరవ లక్ష్మి , జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ ముత్యం రెడ్డి ,ఫిజికల్ డైరెక్టర్ టి.జి. విశ్వప్రసాద్ తదితరులు ఉన్నారు

## గ్రామాభివృద్ధిలో కార్మికులది నిరంతర శ్రమ

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** గుండంపల్లి గ్రామ అభివృద్ధిలో పంచాయతీ కార్మికుల నిరంతర శ్రమ ఏన లేనిదని గ్రామ సర్పంచ్ డప్పుల పద్మ నరసయ్య అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందికి శానిటైజర్లు రెయిన్ కోట్లు,ఇతర సామాగ్రినీ పంపిణీ చేశారు.కార్మికుల భద్రతకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ ప్రాధాన్యత అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగ్గుల గంగాధర్, కార్యదర్శి కవిత కరోబార్ రాజేష్ పాలకవర్గ సభ్యులు సిబ్బంది ఉన్నారు.

## సబ్సిడీ మినహాయింపు లేక పెట్రోల్ బంక్ మూత

**ప్రజాపక్షం/రాయికల్:** రాయికల్ పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోలు బాంక్ గత అనేక సంవత్సరాలుగా మూత పడి ఉంది.సొసైటీ పెట్రోలు బంక్ ల వలన నాణ్యతతో కూడిన పెట్రోలు డీజిలు లభిస్తుందనే నమ్మకంతో ప్రజలు అధికంగా ఇదే బం క్ ను వినియోగించుకోనే వారు కానీ అనేక సంవత్సరాలుగా మూత పడి నిరుపయోగంగా ఉంది.కాగా రైతులకు, ప్రజలకు ఉపయోగపడుతుందనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వినియోదారుల పెట్రోల్ బంక్ నిరుపయోగంగా ఉండడంతో ప్రజలు రైతులు అసౌర్యానికి గురవుతున్నారు. పెట్రోలు, డీజిల్ సబ్సిడీ ఇవ్వక మూత గతంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పెట్రోలు బంక్ లకు గతంలో కేంద్ర ప్రభుత్వం నుండి ప్రవైట్ బంక్ లతో సమానంగా కొనుగోలు చేసిన పెట్రోలు డిజిల్ కి సబ్సిడీ వచ్చేదని కానీ ప్రస్తుతం సొసైటీ ల వినియోగదారులకు పెట్రోల్ బంక్ లు సబ్సిడీ రాకపోవడం బంక్ నష్టాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సి ఈ ఓ రవి కుమార్ తెలిపారు.

## గుడి చెరువు సుందరీకరణ తుది దశ పనులు పూర్తి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, గుడి చెరువు బండ్ పార్క్ అభివృద్ధి, సుందరీకరణ, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ, 80 ఫీట్ల రహదారి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. శ్రీ రాజ రాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను ప్రణాళిక ప్రకారం దశల వారీగా చేపట్టి, వేగవంతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన పురోగతిని అధికారులను



అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, నిర్మాణ ప్రక్రియలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. అనంతరం గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆర్చ్, తదితర తుది దశ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి,. ఆలయ ఈఈ రాజేష్, నీటి పారుదల ఈఈ దయాకర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ సహాయం

**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అర్హులైన లబ్దిదారుల వద్దకే ప్రభుత్వ సహాయం చేరాలనే ఉద్దేశంతో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఆదేశాలతో సహాయాన్ని నేరుగా అందజేస్తున్నామని ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగ లక్ష్మి రాజేష్ అన్నారు.ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రూ.38 లక్షల 25 వేల విలువగల 121 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అర్హులైన లబ్దిదారులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్ తో కలిసి నాగలక్ష్మి పంపిణీ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ నిరుపేద,బడుగు బలహీన వర్గాల ప్రజలకు అవసరమైన సమయంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూత ను



అందించడం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలుముల లక్ష్మ ణ్, వివిధ గ్రామాల సర్పంచులు మొగిలి, పురుషోత్తం, లక్ష్మి , బాలాగౌడ్,పందిరి అశోక్, జెల్ల బుచ్చన్న, ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు సంగి ఆనంద్, చీపిరిశెట్టి రాజేష్, విజయ్ బాబు, ప్రశాంత్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ప్రధాన్ రాజీనామా చేయాలి

### సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి, జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి, మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు చేశారు. ఎన్ టి ఏ ను రద్దుచేసి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థుల పై అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ లో సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రశ్నాపత్రాల లీకేజ్ వల్ల మస్తాపానికి గురై చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత నెల రోజుల నుండి దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ప్రశాంతంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న మన దేశ భవిష్యత్తు అయిన విద్యార్థి యువతపై ఢిల్లీ పోలీసులు, కేంద్ర బలగాలే కాక ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ లాంటి సంస్థల నుండి వచ్చిన మత ఉన్మాద గుండాలు తీవ్రంగా దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి ఇప్పటి




వరకు 152 ప్రశ్నపత్రాలు లీకేజీ అయ్యాయని యువత భవిష్యత్తును నిర్ణయించే ప్రశ్నాపత్రాలు లీకేజీ కావడం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న యువత విద్యార్థులు బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారన్నారు. ప్రజాస్వామిక భారతదేశంలో సమస్యలపై ప్రశ్నించడం శాంతియుతంగా నిరసన తెలపడం ప్రతి పౌరుడి యొక్క ప్రాథమిక హక్కుఅన్నారు. ఇప్పటికైనా యువత కోరేది మీ అధికారం కాదని వారి న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోరుతున్నారని ఈ విషయాలపై కేంద్ర ప్రభుత్వం భేషజాలకు పోకుండా వారి సమస్యలను పరిష్కరించాలని లేనియెడల రాబోయే కాలంలో బిజెపిని గద్దె దించడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సోమ నాగరాజు, నల్ల చంద్రమౌళి, కోడం కృష్ణ హరి, సామల రామనారాయణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి ఉద్యావన అధికారి ఎం.అర్చన

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఎల్‌నినో, ప్రభావం దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ధర్మపురి డివిజన్ ఉద్యాన అధికారి ఎం అర్చన సూచించారు. శుక్రవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శంకరావుపేట గ్రామపంచాయతీ ఆవరణలో ఉద్యాన విస్తరణ అధికారి వంశీకృష్ణ ఆధ్వర్యంలో రైతులకు ఎల్ నినో ప్రభావం,ప్రత్యామ్నాయ పంటల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ ఉద్యాన అధికారి అర్చన మాట్లాడుతూ భారత వాతావరణ సూచనల మేరకు ఈ ఏడాది అత్యల్ప వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని తెలిపారు. అందుబాటులో ఉన్న సాగునీటి వసతులను సద్వినియోగం చేసుకుంటూ ప్రత్యామ్నాయ పంటల సాగును చేపట్టాలని రైతులకు సూచించారు.ఆయిల్ పామ్ సాగు విస్తరణ, ఆధునిక పద్ధతులు, కూరగాయల సాగు లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు అలాగే తక్కువ సాగునీటి అవసరం ఉండే పండ్లు, కూరగాయలు పూల మొక్కల సాగుతో రైతులు నిరంతరం ఆదాయం పొందవచ్చని ఆమె సూచించారు . ఉద్యాన శాఖ తరపున పండ్లు , పూల మొక్కలు, కూరగాయలు సాగు చేసే రైతులకు వివిధ రకాల సబ్సిడీలు ఉన్నాయని తెలిపారు.కాబట్టి సమీప గ్రామాల రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ ఉద్యాన అధికారి అర్చన,సర్పంచ్ గోలి గంగారెడ్డి,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి నాణ్యతపై ఆరా తీసిన అదనపు కలెక్టర్ రాజాగౌడ్

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్‌ను జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి సరఫరా విధానం, తాగునీటి నాణ్యత ప్రమాణాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ ఎం. జానకి, ఎంపీడీఓ సీహెచ్ గణేష్, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీఓ రామకృష్ణరాజు, వాటర్ గ్రిడ్ డీఈఈ బి. మల్లేష్, ఏఈఈలు ఏ. వింధ్యరాణి, పి. జ్ఞానేశ్వర్, పి. లత,మేఘా ఏజెన్సీ ప్రాజెక్ట్ మేనేజర్ నాగరాజు,సర్పంచ్ పుప్పాల లక్ష్మి ,ఉప సర్పంచ్ మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ట్రో సమస్యలపై నిర్లక్ష్యం చేయవద్దు

**ప్రజాపక్షం/జగిత్యాల:** జీర్ణకోశ సంబంధిత వ్యాధులు, కాలేయం, ప్యాంక్రియాస్ సమస్యలు, సెల్యూలైటిస్‌తో పాటు వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల విషయంలో ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య నిపుణులు సూచించారు.శుక్రవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మెడికవర్ హాస్పిటల్ గ్యాస్ట్రో నిపుణుడు డాక్టర్ దిలీప్ రెడ్డి, క్రిటికల్ కేర్ నిపుణుడు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, అనస్తీషియా విభాగాధిపతి డాక్టర్ వినయ్ పాల్గొని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కాగానే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, గ్యాస్ట్రో ఇన్‌ఫెక్షన్లు అధికంగా నమోదవుతున్నాయని తెలిపారు. పొట్ట పైభాగంలో తీవ్రమైన నొప్పి వచ్చి వెన్ను వైపు వ్యాపిస్తే దానిని ప్యాంక్రియాటైటిస్‌గా అనుమానించాలని, వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.అలాగే కాలేయంలో ఏర్పడే లివర్ సిస్టులు స్కానింగ్ ద్వారా గుర్తించి మందులు లేదా అవసరమైతే చిన్న శస్త్రచికిత్స ద్వారా శాశ్వతంగా తొలగించవచ్చని వివరించారు.చర్మం కింద ఉండే కణజాలానికి బ్యాక్టీరియా సోకడం వల్ల వచ్చే సెల్యూలైటిస్ వ్యాధి ఎక్కువగా కాళ్లలో కనిపిస్తుందని వైద్యులు తెలిపారు. ప్రారంభ దశలో యాంటీబయోటిక్ చికిత్సతో పూర్తిగా నయం చేయవచ్చని, నిర్లక్ష్యం చేస్తే ఇన్ఫెక్షన్ రక్తంలోకి వ్యాపించి సెప్సిస్‌కు దారితీసి ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రోగులు శస్త్రచికిత్స పేరుతో భయపడాల్సిన అవసరం లేదని, అత్యాధునిక సాంకేతికతతో నాణ్యమైన వైద్య సేవలను మెడికవర్ అందిస్తోందని వైద్యులు తెలిపారు.ఈ సమావేశంలోమెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, చంద్రశేఖర్, సాయితేజ,సంతోష్, పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలి

ప్రజాపక్షం / బెల్లంపల్లి : కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. వామపక్ష విద్యార్థి సంఘాల తెలంగాణ రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులు, యువతపై బిజెపి ప్రభుత్వం నిర్బంధ చర్యలకు పాల్పడటం ఖండనీయమన్నారు. ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పసులేటి వెంకటేష్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, ఎస్ఎఫ్ఐ నాయకుడు అభిషేక్, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

### జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ రూరల్ : రైతులకు ఎరువులు, పురుగుమందులను అధిక ధరలకు విక్రయించే ఫెర్టిలైజర్ దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఫెర్టిలైజర్ దుకాణ యజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలు ఉల్లంఘిస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి మిలింద్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఫెర్టిలైజర్ దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

## తెలంగాణ వార్డ్ సభ్యుల ఫోరం ఆవిర్భావం

### జిల్లా కన్వీనర్‌గా జావిద్ ఎన్నిక

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ రూరల్ : గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల సంక్షేమం, హక్కుల సాధన లక్ష్యంగా తెలంగాణ వార్డ్ సభ్యుల ఫోరం ఆవిర్భవించిందని, ఆ సంఘం కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్‌గా జావిద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని రాష్ట్ర కమిటీ ప్రకటించింది. హైదరాబాద్‌లోని బేగంపేట కంట్రీ క్లబ్‌లో రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఆవిర్భావ సభలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం జనరల్ సెక్రెటరీ మట్ట శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు కవిత, వార్డ్ సభ్యుల ఫోరం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కనక విష్ణు, రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి

ప్రజాపక్షం / కెరమెరి : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కెరమెరి మండలంలోని అనార్పల్లి గ్రామ సర్పంచ్ జాటోత్ శారదా ఉమేష్ కోరారు. శుక్రవారం గ్రామస్తులకు ఆమె మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెరగడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని తెలిపారు. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించాలని సూచించారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

### జిల్లా వ్యవసాయ అధికారి బుర్కుట్ వెంకట్

ప్రజాపక్షం / రెబ్బెన : రైతులకు ఎంఆర్పి కంటే ఎక్కువ ధరకు ఎరువులు విక్రయిస్తే డీలర్లపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా వ్యవసాయ అధికారి బుర్కుట్ వెంకట్ హెచ్చరించారు. శుక్రవారం రెబ్బెన మండల రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో ఇన్‌పుట్ డీలర్లు, ఏఈఓలు, రైతులతో పంటల ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు నిషేధిత మోనో, గ్లైఫోసేట్, గడువు ముగిసిన మందులను విక్రయించవద్దని స్పష్టం చేశారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలను సరిగ్గా నిర్వహించాలని, రైతులకు తప్పనిసరిగా బిల్లు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. వరి



సాగును నీటి సౌకర్యం ఉన్న పొలాలకే పరిమితం చేసి కందులు, మినుములు, పెసర, జొన్న, మొక్కజొన్న, సజ్జ వంటి తక్కువ నీటి అవసరం ఉన్న పంటలు వేసుకోవాలన్నారు. ఆగస్టు 20 వరకు పత్తి, కంది, పెసరు, నువ్వులు, జొన్న పంటలు సాగు చేయడానికి అనుకూలమని తెలిపారు.అధికారుల సలహాలు పాటిస్తూ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని కోరారు. ఈ సమావేశంలో ఏఈఓలు, ఇన్‌పుట్ డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# 'సర్' ప్రక్రియను విజయవంతం చేయాలి

### ఆరెపల్లి మోహన్, ఆత్రం సుగుణక్క

ప్రజాపక్షం / జైనూర్ / కెరమెరి : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై జైనూర్, కెరమెరి మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ ఎస్ఐఆర్ పరిశీలకులు ఆరెపల్లి మోహన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని నాయకులు తెలిపారు. ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకుని, ఏవైనా తప్పులుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేసుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో నియోజకవర్గ



ఇన్ చార్జ్ శ్యాంనాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు, ఆత్మ చైర్మన్ రాథోడ్ రమేష్, వైస్ ఎంపిపిలు షేక్ రషీద్, చిల్లె లక్ష్మణ్, మండల అధ్యక్షుడు కుసుం రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాజిద్ దేశ్ ముఖ్, సర్పంచులు మాడవి మనోహర్, రాందాస్, అర్జున్, రాజేందర్, ఆనంద్ రావు, అన్నగ, కాంగ్రెస్ నాయకులు అబ్బు మోసిన్, షాకీర్, దినేష్, మునీర్ హైమద్, గోగార్ల రాజయ్య, శ్రీకాంత్, సుజాయిత్ ఖాన్, శంకర్, మొహ్మద్, సుదర్శన్, దిలీప్, బిఎల్‌ఎలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓవర్‌మెన్ ఆగడాలపై కార్మికుల ఆందోళన

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ పరిధిలోని ఎస్ఆర్పి 3 గని జనరల్ షిఫ్ట్ ఓవర్‌మెన్ మోసిన్ ఆగడాలను నిరసిస్తూ శుక్రవారం గని కార్మికులు ఆందోళన చేపట్టారు. ఉద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ తీవ్ర పదజాలంతో దూషిస్తున్నారని ఆరోపిస్తూ కార్మికులు, గుర్తింపు సంఘం నాయకులు గని యాజమాన్యానికి వినతిపత్రం అందజేశారు. విధుల కేటాయింపులో ఇబ్బందులకు గురిచేస్తూ అభ్యంతరం తెలిపిన వారిని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అధికారులు, మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద కార్మికులు నిరసన తెలిపారు. మోసిన్ వచ్చి బాధిత ఉద్యోగులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. గని మేనేజర్ కార్మికులతో చర్చలు జరిపి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళనను తాత్కాలికంగా విరమించారు. ఏఐటియుసి డిప్యూటీ జన



రల్ సెక్రటరీలు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా, పిట్ కార్యదర్శి మురళి చౌదరి, పిట్ ఉపాధ్యక్షుడు తొటం మల్లేష్, సహాయ కార్యదర్శి కారుకూరి నగేష్, నాయకులు నరేష్, కంది శ్రీనివాస్, సాగర్, మహేష్, రమేష్, రాజయ్య, భోగి గోపి, బొజ్జ రాజయ్య, బాధిత ఉద్యోగులు పాల్గొన్నారు.

## పలు రైళ్ల నిలుపుదలపై వినతిపత్రం

ప్రజాపక్షం / సిర్పూర్ టి : సిర్పూర్ టి రైల్వే స్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లను నిలపాలని కోరుతూ స్థానిక ప్రజలు, యువకులు షరీక్ హుసేన్ ఆధ్వర్యంలో శుక్రవారం రైల్వే అధికారులకు వినతిపత్రం అందజేశారు. డివిజనల్ రైల్వే మేనేజర్ గోపాలకృష్ణన్ పర్యటన సందర్భంగా ఈ వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, ఉద్యోగం, వైద్యం, వ్యాపార అవసరాల కోసం ప్రజలు రైళ్లపై ఆధారపడుతున్నారని, ముఖ్యమైన రైళ్లకు నిలుపుదల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాజీపేట్‌నాగ్‌పూర్ ప్యాసింజర్‌తో పాటు ఇతర రైళ్లను ఇక్కడ నిలపాలని కోరారు. దీనిపై స్పందించిన అధికారులు కాజీపేట్‌నాగ్‌పూర్ ప్యాసింజర్ నిలుపుదలకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత, ప్రజలు పాల్గొన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి

ప్రజాపక్షం / వాంకిడి : నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ఎఐవైఎఫ్, డివైఎఫ్ఐ నాయకులు పిప్పిరి వెంకటేష్, శ్రీకాంత్ డిమాండ్ చేశారు. వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్‌కు యువజన సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా జూనియర్ కళాశాలను మూసివేసి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం తీవ్రంగా ఖండనీయమన్నారు.

## రోడ్లపై పశువులు.. ఇబ్బందుల్లో జనాలు!

ప్రజాపక్షం/మావల: మండల కేంద్రంతో పాటు ప్రధాన రహదారులపై పశువులు విచ్చలవిడిగా సంచరిస్తూ వాహనదారులు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తున్నాయి. రోడ్ల మధ్యలోనే గుంపులుగా తిరుగుతూ, కూర్చుంటుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో రోడ్డుపై ఉండే పశువులు స్పష్టంగా కనిపించక అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ప్రమాదాల్లో ఒకవైపు వాహనదారులు తీవ్రంగా గాయపడుతుంటే, మరోవైపు పశువులు కూడా ప్రాణాలు కోల్పోతున్నాయి. రోడ్లపై పశువులు గుంపులుగా చేరుతున్నా పంచాయతీ అధికారులు కానీ, సంబంధిత యంత్రాంగం కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పశువులను రోడ్లపైకి వదిలేసే యజమానులకు అవగాహన కల్పించడంతో పాటు, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై జరిమానాలు విధించాలని కోరుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లపై పశువుల సంచారాన్ని అరికట్టి, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## కెటిఆర్ జన్మదినం సందర్భంగా పండ్లు, పుస్తకాల పంపిణీ

ప్రజాపక్షం/నేరడిగొండ: బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గురువారం 'గిఫ్ట్ ఏస్మైల్' పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 100 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి నేతపై దాడి

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా ప్రెస్ క్లబ్ లో ఐఎన్‌టియుసి సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావుపై శుక్రవారం కొంతమంది కార్మికులు దాడికి పాల్పడ్డారు. ఉద్యోగాల ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్లు, క్వార్టర్ల కేటాయింపు, డిప్యూటేషన్లు, కాంట్రాక్టు ఉద్యోగాల పేరిట శంకర్రావు తమ వద్ద నుంచి భారీగా నగదు వసూలు చేశారని బాధితులు ఆరోపించారు. డబ్బులు తీసుకుని పనులు చేయకుండా, ఆపై నగదు తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేస్తుండటంతో ఆగ్రహించిన కార్మికులు ముకుమ్మడిగా ఈ దాడి చేశారు. యూనియన్ పదవిని అడ్డుపెట్టుకుని అమాయక కార్మికులను మోసం చేస్తున్న ఇటువంటి నాయకుడిపై ఐఎన్‌టియుసి నాయకత్వం చర్యలు తీసుకోవాలని బాధిత కార్మికులు డిమాండ్ చేశారు.

## కెటిఆర్ పుట్టినరోజున మొక్కల పంపిణీ

ప్రజాపక్షం / కౌటాల : బిఆర్ఎస్ కార్యకారీ అధ్యక్షుడు కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కౌటాల మండలంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

ప్రజాపక్షం / సిర్పూర్ టి : వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సిర్పూర్‌టి మండలం అచ్చెల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ రాచెర్ల రజిని ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేశారు. పంపిణీ చేసిన మొక్కలను ప్రతి కుటుంబం విధిగా నాటి బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫహిమ భాను, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాచెర్ల మహేష్ యాదవ్, వార్డు సభ్యుడు ఉదినేపల్లి మల్లేష్, ఆశా వర్కర్ సుశీల, సీనియర్ మేట్ జాదే నానాజీ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థినులకు దుస్తుల పంపిణీ

ప్రజాపక్షం / సిర్పూర్ టి : సిర్పూర్ టి మండల కేంద్రంలోని కాగజ్‌నగర్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల విద్యార్థినులకు శుక్రవారం ఎంపిడిఒ కోట ప్రసాద్ ఒక జత ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. పాఠశాలను సందర్శించిన ఆయన, అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలు, అవసరమైన మౌలిక వసతులపై ప్రిన్సిపాల్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా అదనపు శౌచాలయాలు, తరగతి గదులు, వాటర్ హీటర్ల ఏర్పాటు అవసరమని ప్రిన్సిపాల్ వివరించగా, వీటి కల్పన కోసం జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం మహేష్, సిసి పరమేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లారెడ్డి పార్థివదేహానికి ఎంఎల్‌సి అంజిరెడ్డి నివాళులు

**ప్రజాపక్షం / మంచిర్యాల :** బిజెపి నాయకుడు ముల్కల మల్లారెడ్డి పార్థివదేహానికి ఎంఎల్‌సి అంజిరెడ్డి శుక్రవారం నివాళులర్పించారు. మంచిర్యాల పట్టణంలోని మల్లారెడ్డి నివాసానికి చేరుకున్న ఆయన, మల్లారెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ మల్లారెడ్డి 2013లో బిజెపిలో చేరారని, 2014లో పార్టీ ఎంఎల్‌ఎ అభ్యర్థిగా పోటీ చేసి పార్టీ బలోపేతానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. మల్లారెడ్డి మృతితో బిజెపి ఒక పెద్ద దిక్కును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, బిజెపి జాతీయ బీసీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ కూడా మల్లారెడ్డికి నివాళులర్పించినట్లు తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్,పాల్గొన్నారు.

## సిహెచ్‌సిని తనిఖీ చేసిన డిప్యూటీ కలెక్టర్

**ప్రజాపక్షం / వాంకిడి :** వాంకిడి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆసిఫాబాద్ డిప్యూటీ కలెక్టర్ జసింథ్ జోయెల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ల్యాబ్, వాక్సినేషన్ రూమ్, ఐపీ వార్డులు, మందుల నిల్వ గది, ప్రసూతి విభాగాలను పరిశీలించి, రోగులతో మాట్లాడి వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. దోమల నివారణ, పరిశుభ్రతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యాధికారి డాక్టర్ వినయ్ ఉప్రే, జిల్లా కుష్ఠ వ్యాధి సమన్వయకర్త ఇస్లావత్ శ్యామ్లాల్, ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ పాల్గొన్నారు.

## మందమర్రికి పల్లకి సైకిల్ యాత్ర

**ప్రజాపక్షం / మందమర్రి :** గురు పౌర్ణమి ఉత్సవాల సందర్భంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయపూర్ నుంచి హైదరాబాద్‌లోని నిఖిల్ చేతన కేంద్రం వరకు నిర్వహిస్తున్న పల్లకి సైకిల్ యాత్ర శుక్రవారం మందమర్రికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక శ్రీ అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు యాత్రా బృందానికి ఘన స్వాగతం పలికారు. పరమహంస సద్గురుదేవ్ స్వామి నిఖిలేశ్వరానంద మహారాజ్ ఆశీస్సులతో బ్రహ్మర్షి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ యాత్ర సాగుతోంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సనాతన సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలు, గురుభక్తిపై ప్రజల్లో చైతన్యం నింపేందుకు ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. దాదాపు 700 కిలోమీటర్ల మేర సాగే ఈ యాత్రలో 50 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని, గురు పౌర్ణమి నాటికి హైదరాబాద్‌లోని గురు పీఠానికి చేరుకుంటామని వివరించారు. యాత్రలో బస చేసే ప్రతి పట్టణంలో సాంప్రదాయాల ప్రాముఖ్యతను వివరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## నాగన్న సంతాప సభను విజయవంతం చేయాలి

### అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీనివాస్

**ప్రజాపక్షం / రెబ్బన :** కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్‌లెనినిస్ట్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, అరుణోదయ గౌరవ అధ్యక్షుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను విజయవంతం చేయాలని అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యుడు గోలేటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గోలేటి టౌన్‌షిప్‌లో శుక్రవారం సంతాప సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుణోదయ నాగన్న ఎమర్జెన్సీ కాలం నుంచి సాంస్కృతిక ఉద్యమంలో అలుపెరగని కృషి చేశారని కొనియాడారు. ప్రజలను చైతన్యవంతం చేయడానికి అనేక ప్రజా కళారూపాలు, బుర్రకథలు, పాటలు రచించి స్వయంగా పాడారని తెలిపారు. అమరవీరులను ప్రజల గుండెల్లో నిలిపేలా ఆయన పాడిన పాటలు దేశ



వ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయన్నారు. పేదరికం, అనారోగ్యంతో పోరాడుతూనే తుది శ్వాస వరకు విప్లవ ఉద్యమంలో కొనసాగారని, ఆయన మరణం సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. నాగన్న అందించిన పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. అరికెళ్ల పోచన్న, కుమార్, సావిత్రి, రాధా, చందు పాల్గొన్నారు.

## తక్కువ ఖర్చుతో నేల ఆరోగ్యాన్ని కాపాడాలి

### సహాయ వ్యవసాయ సంచాలకుడు ప్రసాద్

**ప్రజాపక్షం / మందమర్రి :** నేల ఆరోగ్య పరిరక్షణకు తక్కువ ఖర్చుతో కూడిన సహజ వ్యవసాయ పద్ధతులు ఎంతగానో దోహదపడతాయని సహాయ వ్యవసాయ సంచాలకుడు బానోత్ ప్రసాద్, వ్యవసాయ అధికారి కిరణ్మయి తెలిపారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో మందమర్రి మండలం ఆదిల్పేటలో శుక్రవారం రైతులకు అవగాహన సమావేశం, క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహజ వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు నేల సారవంతత పెరుగుతుందని వివరించారు. ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వాతావరణ మార్పులకు అనుగుణంగా



కంది, మినుము, పెసర, నువ్వులు, జొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాలని సూచించారు. అనంతరం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లు, గోదాములను పరిశీలించారు. ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, కృషి సఖిలు వసంత, లిఖిత, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజా పక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని వాస్తాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.మండలంలోని అన్ని గ్రామాలకు నూతన ఇజిఎస్ ( వివిజిరామ్‌జి )పథకం కింద కమ్యూనిటీ హాళ్లు,కళ్యాణ మండపాలను మంజూరు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.అదేవిధంగా చెరువుల మరమ్మతులు, లిఫ్ట్ ఇరిగేషన్ పనులను చేపట్టి సాగునీటి సౌకర్యాలను మెరుగుపరుస్తామని, మండలంలోని అన్ని ప్రధాన రహదారుల అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం వట్టోలి గ్రామంలో రూ.37 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



భూమిపూజ నిర్వహించారు.విద్యాభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మార్వో సూర్య రావు ఎంపీడీఓరామకృష్ణ సర్పంచ్ దయా నంద్ ప్రజాప్రతినిధులు, అధికారులు, సీనియర్ నాయకులు,అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు గ్రామస్థులు,పాల్గొన్నారు.

## ముథోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్‌ను కొనసాగించాలి

**ప్రజాపక్షం/ముథోల్ :** ముథోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న గైనకాలజిస్ట్ (ఎంఎస్) వైద్యాధికారిని బోథ్‌కు మార్పు చేయాలన్న నిర్ణయాన్ని రద్దు చేసి ముథోల్‌లోనే కొనసాగించాలని గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. శుక్రవారం ముథోల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ షబానా బేగం ఏజాజోద్దీన్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఈ మేరకు తీర్మానం ఆమోదించారు.గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ ముథోల్ మండలంతో పాటు బాసర,తానూర్ మండలాలకు చెందిన ప్రజలు కూడా వైద్య సేవల కోసం ముథోల్ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని తెలిపారు.ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, మహిళలకు గైనకాలజిస్ట్ సేవలు అత్యంత అవసరమని, ఈ వైద్యాధికారిని మార్పు చేస్తే వేలాది మంది మహిళలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ముథోల్ ప్రజలకు అందుతున్న కనీస సేవలను సైతం నిర్వీర్యం చెయ్యొద్దని విన్నవించారు.గైనకాలజిస్ట్ మార్పు నిర్ణయంపై ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని గైనకాలజిస్ట్‌ను ముథోల్ స ఆసుపత్రిలోనే కొనసాగించాలని గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ తీర్మాన ప్రతిని భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య సేవల సమన్వయ అధికారి (డీసీహెచ్‌ఎస్) డాక్టర్ కాశినాథ్‌కు అందజేసి మార్పు ఉత్తర్వులను పునఃపరిశీలించి రద్దు చేయాలని ప్రజాప్రతినిధులు కోరనున్నట్లు తెలిపారు.



## మొక్కలు నాటి సంరక్షించాలి

**ప్రజాపక్షం / జైనూర్ :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జైనూర్ మండలంలోని పవర్ గూడ గ్రామ సర్పంచ్ తొడసం రాజేందర్ కోరారు. శుక్రవారం పవర్ గూడలో గ్రామస్తులకు ఆయన మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెరగడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని తెలిపారు. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని బాధ్యతగా కాపాడుకోవాలని, ప్రభుత్వం చేపడుతున్న పచ్చదనం కార్యక్రమాలకు ప్రజలు సహకరించి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులో ఎరుపు రంగు ఇంధనం

**ప్రజాపక్షం / వాంకిడి :** వాంకిడి మండల కేంద్రంలోని హెచ్‌పి పెట్రోల్ బంకులో వాహనదారులకు పోసిన ఇంధనం ముదురు ఎరుపు రంగులో ఉండటంతో పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణంగా పెట్రోల్ స్వల్ప పసుపు లేదా పారదర్శక రంగులో ఉంటుంది. అయితే ఇక్కడ పోసిన ఇంధనం ఎరుపు రంగులో ఉండటంతో అనుమానం వచ్చి వాహనదారులు ఒక సీసాలో తీసుకొని పరిశీలించారు. రంగు భిన్నంగా ఉండటంతో బంకు సిబ్బందిని ప్రశ్నించగా, ఇది పవర్‌ఫుల్ పెట్రోల్ అని సమాధానమిచ్చినట్లు వారు తెలిపారు. అయితే ఈ ఇంధనం నాణ్యత, దాని గ్రేడ్ పై స్పష్టత లేకపోవడంతో వాహనాలు చెడిపోతాయేమోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. పౌర సరఫరాల శాఖ, లీగల్ మెట్రాలజీ అధికారులు బంకును తనిఖీ చేసి ఇంధన నమూనాలను పరీక్షించాలని కోరుతున్నారు. నమూనాలను ప్రయోగశాలకు పంపి నివేదికను బహిర్గతం చేయడం ద్వారా ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## పచ్చదనమే ప్రగతికి పునాది

**ప్రజాపక్షం / వాంకిడి :** ప్రకృతిని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని వాంకిడి మండలం సరండి గ్రామ సర్పంచ్ మొహార్లే బాపూజీ అన్నారు. శుక్రవారం సరండి గ్రామంలోని వివిధ వీధుల్లో పర్యటిస్తూ ఆయన గ్రామస్తులకు స్వయంగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాల్లో కనీసం ఒక మొక్క నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఉష్ణోగ్రతల పెరుగుదల, భూగర్భ జలాలు తగ్గిపోవడం వంటి సమస్యలను అరికట్టడానికి చెట్లు నాటడం అత్యంత అవసరమన్నారు.పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల గ్రామస్తులు పాల్గొన్నారు.

## నెన్నెలలో పాఠశాలల బంద్

**ప్రజాపక్షం / నెన్నెల/ బెల్లంపల్లి టౌన్ :** నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి నిరసనగా నెన్నెల మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల బంద్ నిర్వహించారు. కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు డిసిసి వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టి బాధితులకు సంఘీభావం తెలిపారు.మండల యూత్ అధ్యక్షుడు కంపేల రాజశేఖర్, గట్టు సంతోష్ గౌడ్, చిరంజీవి, ఎన్‌ఎస్ యుఐ నాయకులు వెంకటేష్, అల్లంపల్లి సంతోష్, శ్రావణ్, సాయి చరణ్, దీపక్, నరేష్ పాల్గొన్నారు.

## ఘనంగా వారాహి నవరాత్రులు

### 52 రకాల ప్రసాదాలతో విశేష పూజలు

**ప్రజాపక్షం / కాసిపేట :** కాసిపేట మండలంలోని మద్దిమడ గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శ్రీశ్రీశ్రీ అమ్మ స్వరూపిణి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి నిత్య పూజలు, హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సొసైటీ అధ్యక్షుడు ఎనగందల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తత్ర భీంరావు, కమిటీ సభ్యులు నిర్వహించారు.

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం / కాసిపేట :** భారత రాష్ట్ర సమితి (బిఆర్‌ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదిన వేడుకలను కాసిపేట మండలంలోని దేవాపూర్ లో బిఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బిఆర్‌ఎస్ నాయకుడు, ఆదివాసీ నేత సిడాం శంకర్ కుటుంబానికి పార్టీ తరపున రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## ఫామ్ పాండ్ భూగర్భ జలాల పెంపుదలకు దోహదం

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం లోని రాజుర గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్యామల మరియు ఏపీఎం భోజన్న తదితర అధికారులు గ్రామంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జలసిరి ఫామ్ పాండ్ లు భూగర్భ జలాల పెంపుదలకు దోహదం చేస్తాయని రైతులు ముందుకు వచ్చి వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్ పాండ్ లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ప్రభుత్వం ఈ నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు.ఎల్ నీనో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉన్నాయని నీటి నిల్వ నిర్మాణల వల్ల అత్యవసర పరిస్థితిలో పంటకు నీరు అందుతుందని తెలిపారు.గ్రామంలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని తెలిపారు.ఉప సర్పంచ్ సురేష్,వీడీసీ చైర్మన్ ముత్తా గౌడ్,సాయిప్రసాద్,ఏఈఓ మౌనిక ,టీఏ రవీందర్ ,ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/పెంబి :** 24 మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి,వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అంగన్వాడీ చిన్నారులకు అరటి పండ్లు అందజేశారు.మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ గంగారెడ్డి,నాయకులు గోవింద్ ,మొలిగే చిన్నయ్య,బడుగు మల్లేష్, రమేష్, బుమగౌడ్,మహేందర్, ఉన్నారు.

## గురుపూర్ణిమ ఉత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయ అధికారులు

**ప్రజా పక్షం/భైంసా :** ఈ నెల 29 న వ్యాస పూర్ణిమ సందర్భంగా బాసర అమ్మ వారి క్షేత్రం లో మూడు రోజుల పాటు గురుపార్ణమి ఉత్సవాలు నిర్వహించనున్న సందర్భంగా శుక్రవారం భైంసా లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ను ఆలయ అధికారులు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉత్సవ ఏర్పాట్ల పై ఆలయ ఇ. వో. అంజలీ దేవి తో చర్చించారు.భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, వేద పండితులకు సన్మాన కార్యక్రమం తదితర అంశాల పై చర్చ జరిగింది.. ఆలయ పునరనిర్మాణం ప్రారంభం అయినా తరుణం లో నిర్మాణ పనుల విషయమై ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు.ఆహ్వానం సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు ఆశీర్వచనాలు అందజేసి అమ్మ వారి తీర్థ ప్రసాదాలను ఇచ్చారు.

## నూతన ఎస్ఐ ప్రదీప్‌కు సన్మానం

**ప్రజా పక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలానికి నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ మర్యాదపూర్వకంగా కలిసి ఉమెన్ రైట్స్ నిర్మల్ జిల్లా కన్వీనర్ తోకల సరస్వతి మరియు గంగపుత్ర సొసైటీ ప్రెసిడెంట్ భూమేష్ అబ్దుల్లాపూర్ సర్పంచ్ జయ లలిత భోజా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

# యాంటీ డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/భైంసా :** భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల (సిఆర్‌పి జిడిసి) లో విద్యార్థులు, సిబ్బందికి యాంటీ డ్రగ్స్ (మాదకద్రవ్యాల నిరోధం) మరియు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ బుచ్చయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి భైంసా సబ్ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ. శ్రీనివాస్ మాట్లాడుతూ, నేటి యువత మాదకద్రవ్యాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు వహించాలని, గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయవద్దని స్పష్టం చేశారు. ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. సంతోష్ కుమార్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రవి కుమార్, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ భీమారావు, డాక్టర్ ఎం.శంకర్, డాక్టర్ నాహెద్, రాజు,డాక్టర్ కల్పనలతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# బుధవారపేటలో గణపతి షెడ్ నిర్మాణానికి శుంకుస్థాపన

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ పట్టణంలోని 36వ వార్డు పరిధిలోని బుధవారపేటలో నూతనంగా నిర్మించనున్న గణపతి షెడ్ నిర్మాణ పనులకు శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరై వైభవంగా భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడతాని,ప్రజల ఆధ్యాత్మిక అవసరాలతో పాటు కాలనీల సర్వాంగీణ అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు తమ పాలకవర్గం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. స్థానిక ప్రజలు, కాలనీవాసుల సహకారంతో ఈ గణపతి షెడ్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కత్తి నరేందర్, నాయకులు పెండం శ్రీనివాస్, ఎస్సీ డిపార్ట్‌మెంట్ టౌన్ ప్రెసిడెంట్ ఎర్ర రాహుల్, కాలనీ పెద్దలు రాజలింగం, చిన్నయ్య, ముత్తన్న, జ్ఞానేశ్వర్, యువ నాయకులు ఎర్ర రాజు, సంపత్ రాజు, రజినేష్ మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నూతన బాధ్యతలు స్వీకరించిన కాంగ్రెస్ నాయకులకు ఘన సన్మానంశుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తికాంగ్రెస్ పార్టీలో నూతన బాధ్యతలు స్వీకరించిన నాయకులను నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ టౌన్ ప్రెసిడెంట్‌గా నూతనంగా ఎన్నికైన ఎర్ర రాహుల్,పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన కత్తి సురేష్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని మరింతగా పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కత్తి నరేందర్,అడప పోశెట్టి,కాంగ్రెస్ నాయకులు కత్తి నితీష్,మూట సురేష్,తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిరసన

**ప్రజా పక్షం/లోకేశ్వరం :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు లోకేశ్వర మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.నీట్ పరీక్షల వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు సీజెపి ఆప్ ఎస్పీ పార్టీలు విద్యార్థులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. భారతమాతపై అవమానకర వ్యాఖ్యలు చేసిన నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## 500 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం

**ప్రజాపక్షం/పెంబి :** పెంబి మండలంలోని పెంబితండా ఇటికేల్ తండా గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై ఎక్సైంజి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో భాగంగా 500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు యన్ ఫోర్స్ మెంట్ సిఐ గంగా రెడ్డి ఎక్సైంజ్ ఎస్సై వసంతరావు తెలిపారు.అనంతరం ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.



## వినూత్నరీతిలో మాజీ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** మాజీ మంత్రి,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సంధర్బంగా ఖానాపూర్ మండలం గోసంపల్లి సర్పంచ్ కొక్కుల సుభద్ర ఆద్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను వినూత్న రీతిలో నిర్వహించారు. శుక్రవారం గ్రామంలోని వ్యవసాయ పొలంలో వరి నారు తో కేటీఆర్ అనే ఆంగ్ల అక్షరాలను రూపొందించి మాజీ మంత్రి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు.రైతుల పక్షాన మాజీ మంత్రి కేటీఆర్ చేస్తున్న నిరంతర పోరాటాలకు సంఘీభావంగా పొలంలో జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఇసారపు నవీన్,మారుతి,మల్లేష్,రాజేశ్వర్, దేవన్న ,అనిల్ ,లక్ష్మ ణ్,వెంకటేష్ లు పాల్గొన్నారు.

## మన్మద్‌లో గ్రామంలో మెడికల్ క్యాంప్

**ప్రజా పక్షం/లోకేశ్వరం :** మన్మద్ గ్రామంలో వర్షకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సర్పంచ్ బా యమొల్ల లలిత భోజన్న ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆహారం పట్ల శుభ్రత పాటించాలని సర్పంచ్ మరియు ఏఎన్ఎం గోదావరి,ఆశాలులు సూచనలు తెలిపారు.అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం లో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసారు.మరియు గ్రామంలో కరెంట్ స్తంభాలను వేయించడం జరిగింది.ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి ,ఉప సర్పంచ్ గీతా భవాని ,సాయిప్రసాద్ ,పంచాయతీ కార్యదర్శి సుప్రియ, వార్డు సభ్యులు భోజన్నా రాజు, సంగెం సాయిలు పాల్గొన్నారు.

## ఆలయాల నిర్మాణాలకు నిధుల మంజూరు

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**ప్రజా పక్షం/భైంసా :** మండలం లోని లింబా (బి) కోతుల్ గాం, కుంసర గ్రామాల్లో ఆలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు కావడంతో పాటు టెండర్ ప్రక్రియ పూర్తి కావడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు.శుక్రవారం భైంసా లోని తన నివాసం లో అయన ఈ విషయాన్ని వెల్లడించారు.లింబాబి గ్రామం లో శివాలయ నిర్మాణానికి 10 లక్షల రూపాయల నిధులు,భైంసా మండలం లోని కోతుల్ గ్రామం లో బీరప్ప ఆలయానికి 10 లక్షల రూపాయల నిధులు కుంసర గ్రామంలో హనుమాన్ ఆలయానికి 10 లక్షల రూపాయల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు.నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి, ఇంచార్జి మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కి కృతజ్ఞతలు చెప్పారు.

## ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

**ప్రజా పక్షం/భైంసా :** భైంసా పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు గురువారం తొలి ఏకాదశి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ విఠల–రుక్మిణి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భైంసా నుంచి మహారాష్ట్రలోని పండరీపూర్ వరకు ఉన్న పుణ్యక్షేత్ర మార్గాన్ని ప్రతిబింబించే రూట్ మ్యాప్‌ను వివిధ అలంకరణ సామగ్రితో రూపొందించి ప్రదర్శించారు.ఈ ప్రత్యేక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.చిన్నారుల్లు సంప్రదాయ దుస్తులు ధరించి విఠల విఠల పాండురంగ విఠల అంటూ భక్తి భజనలు నిర్వహించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. విద్యార్థుల భక్తి, ఉత్సాహం సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తొలి ఏకాదశి విశిష్టత,ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత

గ్రామ పాలక వర్గ సభ్యుడు కట్కూరి సాయి

**ప్రజాపక్షం/బోథ్ :** మన గ్రామం మన బాధ్యత లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ తమ పరిసరాలు పరిశుభ్రం ఉంచుకొని సీజనల్ వ్యాధులకు రాకుండా దూరం ఉండాలి అని 7వ,వార్డ్ సభ్యుడు కట్కూరి సాయి అన్నారు. శుక్రవారం7వ వార్డ్ లో మన గ్రామం మన బాధ్యత లో భాగంగా వర్షాకాలపు లో సీజనల్ వ్యాధులు రాకుండా, దోమల నిల్వ ఉన్న నీరు తీసివేయలని, చెత్త చెదారం ఉండకుండా చెయ్యాలి అని చెత్తను చెత్త బుట్టలో వేయాలి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ సహకరిస్తే మన గ్రామం అభివృద్ధి దిశగా కొనసాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో లో ANM లు సిబ్బంది కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కెటిఆర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ ఎమ్మెల్యే డా. అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు శుక్రవారం మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడుశ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బోథ్ మండల కేంద్రంలో కేటీఆర్ గారి జన్మదిన వేడుకలు జరిపారు.కే.టీ.ఆర్.50వ జన్మదిన సందర్భంగా బోథ్ మండల కేంద్రంలోనీ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లనుబోథ్ మండల బీఅర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు.సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు స్వామి,మండల కన్వీనర్ నారాయణ రెడ్డి,బోథ్ పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్, విడిసి చైర్మన్ పోతన్న,సర్పంచ్ లు రూప్చంద్,రాజేందర్,రవి,రవీందర్, సంజీవ్,రాజు రెడ్డి, బాబులల్,రామకిష్టు,సీనియర్నాయకులురమణరెడ్డి,బాపురెడ్డిగంగమల్లు,నరేందర్డ్డి,ఆటో మల్లేష్,ప్రకాష్ రెడ్డి, సందీప్, సురేష్, గులాబ్ సింగ్,గంగారెడ్డి,అందుర్ ఉప సర్పంచ్ మామిడి సంతోష్, సలీం,ఇఫ్తేకర్,గబ్బర్ సింగ్,ధీరజ్ మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులుబీ.అర్.ఎస్.నాయకులు పాల్గొన్నారు.

## యోగా మాస్టర్ ఉప్పు రవీందర్‌కు సన్మానించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/భైంసా :** భైంసా మండలం లోని ఇలేగామ్ గ్రామానికి చెందిన యోగా మాస్టర్ ఉప్పు రవీందర్ ఇటీవల నేషనల్ ఎడ్యుకేటర్ ఐకాన్ అవార్డు అందుకోవడం తో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ శుక్రవారం భైంసా లో శాలువ తో సన్మానించి అభినందించారు.యోగాలో మంచి ప్రావీణ్యం పొందడం శుభపరిణామం అన్నారు.ఆరోగ్య వంతంగా ఉండటానికి ప్రజలకు యోగా అవశ్యకతను వివరించాల్సిందిగా సూచించారు.కార్యక్రమం లో కౌన్సిలర్ అమోల్,నాయకులు చింతపండు మహేష్, శివాజీ పటేల్,పలువురు సర్పంచ్ లు పాల్గొన్నారు.

## 27న బాలికల కళాశాలలో ఇంటర్ స్పాడ్ అడ్మిషన్లు

**ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి:** నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండల పరిధిలోని మునిపల్లి గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలికల కళాశాలలో ఈ నెల 27వ తేది సోమవారం రోజున ఇంటర్ స్పాడ్ అడ్మిషన్లను నిర్వహించనున్నట్లు ఆర్‌సిఓ, ప్రిన్సిపల్ లు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినులు మునిపల్లి కళాశాలలో నేరుగా తల్లిదండ్రులతో పాటు హాజరు కావాలని కోరారు. పదో తరగతిలో 480కి పైగా మార్కులు వచ్చిన విద్యార్థులు అర్హులని, పదోతరగతి మెమో, ఒరిజినల్ టీసీ, బోనాఫైడ్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, మూడు సెట్ల జిరాక్స్‌లు తీసుకు రావాలని ఆర్‌సిఓ, ప్రిన్సిపల్ లు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన డిఆర్‌డిఒ పిడి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాయన్న ఆకస్మికంగా పర్యటించి, స్థానిక ప్రభుత్వ పాఠశాలలోని వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జైతాపూర్ గ్రామ సర్పంచ్ నాగుల రాజుగౌడ్ పాఠశాలకు సంబంధించిన పలు అంశాలను పిడి దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల మానసిక, శారీరక దారుఢ్యం కోసం పిఈటి టీచర్‌ను నియమించాలని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించేలా చూడాలని కోరారు. గామంలో పచ్చదనం, పరిశుభ్రత నిర్వహణపై హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ నాగుల రాజుగౌడ్ ని, గ్రామ పాలకవర్గాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.

## భీమ్‌గల్‌లో మొక్క నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని 5వ వార్డులో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. స్థానిక కౌన్సిలర్ బోదిరి లావణ్య నర్సయ్య, మాజీ ఎ ంపీపీ ఆర్మూర్ మహేష్, మాజీ వైస్‌చైర్మన్ గున్నాల బాలభగత్, నాయకులు రాజ్‌నాయక్, రాజేశ్వర్, కృష్ణ, సుమన్, సురేష్, రాజేశ్వర్, మహేందర్, నరేష్, అరవింద్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** హైదరాబాద్‌లో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి నివాసంలో మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగాలో పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయటంలో పూర్తిగా విఫలమయ్యారని, ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు. రాష్ట్ర పరిపాల అన్ని రంగాల్లో వైఫల్యం చెందటంతో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం కోల్పోయి బీఆర్ఎస్‌లో చేరుతుఆన్నమని తెలిపారు.తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమైందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడు కేసీఆర్ అన్నారు.

# రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి




**ప్రజాపక్షం/మోర్తాడ్:** రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి అన్నారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని రైతు వేధికలో రైతులకు ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో పంటల వైవిధ్యీకరణపై రైతులకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఓ హరీష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుత వానకాలంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా వర్షాధార పంటలైన కందులు, సజ్జలు, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ పంటలు తక్కువ వర్షపాత పరిస్థితుల్లో కూడా మెరుగైన దిగుబడిని అందించే అవకాశం ఉండటంతో పాటు రైతులకు ఆర్థికంగా కూడా ప్రయోజనకరంగా ఉంటాయని వివరించారు. రైతులు స్థానిక వాతావరణ పరిస్థితులు, నేల స్వభావం వ్యవసాయ శాఖ సూచనలను అనుసరించి పంటలను ఎంపిక చేసుకోవాలని, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించాలని అధికారులు కోరారు. సమావేశంలో గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని పంటల ఎంపిక, సాగు విధానాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్, మండల హార్టికల్చర్ ఆఫీసర్ రాజగౌడ్, మోర్తాడ్ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీలత, లక్‌పతి, మహేష్, భార్గవ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నారాయణ జూనియర్ కళాశాలను సీజ్ చేయాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న నారాయణ జూనియర్ కళాశాలను సీజ్ చేయాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక నగర అధ్యక్షులు సుభాష్ కోరారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమవేదిక, తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ గుర్తింపు సంబంధిత శాఖల అనుమతులు లేకుండా నిర్వహించబడుతున్నట్లు ఆరోపణలున్న నారాయణ విద్యా సంస్థల కళాశాల భవనాన్ని సీజ్ చేసి, సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి వేదిక నగర అధ్యక్షులు సుభాష్, తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మహేష్‌రెడ్డి మాట్లాడుతూ కేశాపూర్ వద్ద ఉన్న నారాయణ ఇంటర్మీడియట్ కళాశాల యాజమాన్యం విద్యాశాఖ నుంచి అవసరమైన అనుమతులు లేకుండానే ఒక ప్రైవేట్ భవనంలో కళాశాలను నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటమాడుతోందని ఆరోపించారు. కళాశాల షిఫ్టింగ్‌కు చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై వెంటనే సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకరావలని డిమాండ్ చేశారు. సుభాష్‌నగర్‌లో నిర్వమిస్తున్న నారాయణ కళాశాల కూడా అవసరమైన అనుమతులు లేకుండానే నడుస్తోందని పేర్కొంటూ తెలంగాణ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ నిబంధనల ప్రకారం సంబంధిత యాజమాన్యంపై చట్టపరమైన పరిపాలన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒకవేళ విచారణలో నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే సంబంధిత కళాశాల భవనాన్ని సీజ్ చేసి కళాశాల యాజమాన్యంపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక నాయకులు సతీష్, సూరజ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం..స్వచ్ఛమైన ఆక్సిజన్ పొందుదాం..



**ప్రజాపక్షం/ఎడపల్లి:** విరివిగా మొక్కలు నాటి స్వచ్ఛమైన ఆక్సిజన్ ను పొందాలని, పరిశుభ్రమైన ఆక్సిజన్ అందించడం ద్వారా మన ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బాపునగర్ గ్రామ సర్పంచ్ నగునూరి అనురాధ పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో బాపునగర్ గ్రామంలోని ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బాపునగర్ గ్రామం చుట్టూ పొలాలు ఉన్నప్పటికీ, కలుషిత గాలి బారిన పడకుండా స్వచ్ఛమైన ఆక్సిజన్ పొందాలంటే గ్రామంలో చెట్ల సంఖ్యను మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగానే గ్రామంలోని ప్రతి ఇంటికి ఉచితంగా మొక్కలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించి పెద్దవి చేసేలా ప్రతి ఒక్క గ్రామస్థుడు బాధ్యత తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అందరం కలిసికట్టుగా మొక్కలు నాటి పెంచడం ద్వారా బాపునగర్ ను హరిత గ్రామంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరికి బదులు ఆరుతడి పంటలు వేసుకోవాలి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎల్‌నినో ప్రభావం కారణంగా రైతులు వరికి బదులుగా కంది, పెసర మినుము వంటి ఆరుతడి పంటలను వేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో వరికి బదులుగా ప్రత్యామ్నయ ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి మాట్లాడారు. ఇప్పటికే వరి వేసుకున్న రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. నిజాంసాగర్ కెనాల్ నీరు ప్రస్తుతం కేవలం తాగునీటికి, పశువుల దాహార్తికే పరిపోతుందని, కాబట్టి పంటలకు నీటిని విడుదల చేయడం కుదరదని స్పష్టం చేశారు. అలాగే యూరియా, ఇతర రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని ఆయన కోరారు. అనంతరం జిల్లా ఉద్యానవన అధికారి నరసింహ మాట్లాడుతూ.. రైతులు కూరగాయాల సాగుపై దృష్టి సారించాలన్నారు.

## బాసర వ్యాస పూర్ణిమ ఉత్సవాలకు ఎస్‌పికి ఆహ్వానం

**ప్రజాపక్షం/బైంసా :** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఈ నెల 27 నుంచి 29 వరకు నిర్వహించనున్న వ్యాస పూర్ణిమ ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ బాసర ఆలయ ఈఓ అంజనీ దేవి, స్థానాచార్యులు ప్రవీణ్ పాఠక్, ఉప ప్రధానాచార్యులు శ్రీపాద్ దీక్షితులు నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఆలయ అధికారులు జిల్లా ఎస్పీకి వ్యాస పూర్ణిమ ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనాలతో ఆశీర్వదించి, వ్యాస పూర్ణిమ ఉత్సవాల ఆధ్యాత్మిక, వైదిక విశిష్టతను వివరించారు. ఉత్సవాలకు విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకోవాలని కోరారు.జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ వారి ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించి, ఆలయ అధికారులు, వేద పండితులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు బాలికల కళాశాలలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

**ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి:** నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండల పరిధిలోని మునిపల్లి గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలికల కళాశాలలో ఈ నెల 25వ తేది శనివారం రోజున ఇంటర్ స్పాడ్ అడ్మిషన్లను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్మూర్( సిఓఈ), సాలూరా(సిఓఈ), బాల్కొండ కళాశాలలో వివిధ గ్రూపులైన ఎంపిసీ, బైపిసి కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించబడుతుందన్నారు. ఆసక్తి గల విద్యార్థినులు మునిపల్లి కళాశాలలో నేరుగా తల్లిదండ్రులతో పాటు హాజరు కావాలని కోరారు. పదో తరగతిలో 480కి పైగా మార్కులు వచ్చిన విద్యార్థులు అర్హులని, పదోతరగతి మెమో, ఒరిజినల్ టీసీ, బోనాఫైడ్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, మూడు సెట్ల జిరాక్స్‌లు తీసుకు రావాలని ఆర్‌సిఓ, ప్రిన్సిపల్ లు ఒక ప్రకటనలో తెలిపారు.

## పనులను తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి

**ప్రజాపక్షం/బాల్కొండ :** వర్షాకాల నేపథ్యంలో పారిశుధ్య చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశం వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బాల్కొండ గ్రామపంచాయతీలో పర్యటించి జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజలు రోగాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తనిఖీ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీఓ గంగామోహన్, ఎపీఓ ఇందిరా, సర్పంచ్ రాజేష్, ఉపసర్పంచ్ రాజేందర్, కార్యదర్శి మోహన్, టిఎ రవీందర్, రాజు, శేషు పాల్గొన్నారు.

## కుర్నాపల్లిలో తాళం వేసిన ఇంట్లో చోరీ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లిలో గ్రామంలో గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. తాళం వేసి ఉన్న ఇంట్లోకి చొరబడి నగదుతో పాటు వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.గురువారం ఉదయం కాలనీ వాసులు ఫోన్ చేసి ఇంటి తలుపులు విరగ్గొట్టి ఉన్నాయని సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న బాధితులు, ఇంట్లో సామాన్లు చిందరవందరగా పడి ఉండటం చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. ఇంట్లో బీరువా లాక్‌ను పగులగొట్టిన దొంగలు లోపల ఉన్న విలువైన వస్తువులను అపహరించారు. ఈ చోరీలో 30వేల నగదు, రూ. లక్ష విలువైన పిల్లల వెండి ఆభరణాలు కలిపి చోరీ మొత్తం సుమారు రూ. 1,30,000 ఉంటుందని బాధితుడు నర్సింలు తెలిపారు. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## ఎమ్మెస్సీ ఫారంలో కమ్యూనిటీ సోక్ పిట్ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** డ్రైనేజీ, వర్షపు నీటిని సద్వినియోగం చేస్తూ భూగర్భ జలమట్టాన్ని పెంచడమే లక్ష్యంగా స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఎమ్మెస్సీ ఫారం గ్రామంలో కమ్యూనిటి సోక్ పిట్(ఇంకుడు గుంత) పనులను గ్రామ సర్పంచ్ ఘనంగా ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ.. గ్రామంలో డ్రైనేజీ నీరు, వర్షపు నీరు రోడ్లపైకి చేరకుండా నేరుగా ఈ ఇంకుడు గుంతలోకి మళ్లించడం జరుగుతుందన్నారు. దీనివల్ల పరిసరాలు పరిశుభ్రత పెరగడంతో పాటు నీరు నేరుగా భూమిలోకి ఇంకి భూగర్భ జలాల శాతం గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు.